# మీ హెపటైటిస్ బి పరీక్షా ఫలితాలను అర్థం చేసుకోండి*

**హెపటైటిస్ బి ప్యానెల్‌లోని రక్త పరీక్షల్లో మూడు పరీక్షలు ఉంటాయి. మీ స్థితిని నిర్ధారించడానికి, ఈ మూడు పరీక్షల ఫలితాలు తెలియాలి. క్రింద ఇచ్చిన చార్టులో, ఈ పరీక్షా ఫలితాలకు సంబంధించిన అత్యంత సాధారణ వివరణ ఇచ్చారు. అయితే, అసాధారణ పరీక్షా ఫలితాలు కూడా వచ్చే అవకాశం ఉంది.**

దయచేసి గమనించండి: వైద్యపరమైన సలహాగా ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ చార్టును తయారుచేయలేదు. పూర్తి వివరణ కోసం మీ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌తో మాట్లాడి, మీ పరీక్షా ఫలితాలకు సంబంధించిన ఒక ముద్రిత కాపీని పొందండి.

| **HBsAg**<br>హెపటైటిస్ బి సర్ఫేస్ యాంటీజెన్ పరీక్ష | **anti-HBs**<br>(HBsAb)<br>హెపటైటిస్ బి సర్ఫేస్ యాంటీబాడీ పరీక్ష | **anti-HBc**<br>(HBcAb)<br>హెపటైటిస్ బి కోర్ యాంటీబాడీ పరీక్ష | **ఫలితాలకు అర్థమేమిటి** | **మీరు ఏం చేయాలి** |
|---|---|---|---|---|
| − | − | − | **మీకు రోగనిరోధకత లేదు/రక్షణ లేదు**<br>• మీకు ఇన్ఫెక్షన్ సోకలేదు, గతంలోనూ సోకలేదు.<br>• మీకు హెపటైటిస్ బి ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది. | **మీకు వ్యాక్సిన్ అవసరం** |
| − | + | − | **మీకు రోగనిరోధకత/రక్షణ ఉంది**<br>• మీకు ఇన్ఫెక్షన్ సోకలేదు.<br>• హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ కారణంగా మీకు రోగనిరోధకత ఉంది. | **మీకు వ్యాక్సిన్ అవసరం లేదు** |
| − | + | + | **సహజంగా సోకిన ఇన్ఫెక్షన్ కారణంగా మీకు రోగనిరోధకత ఉంది**<br>• గతంలో సోకిన హెపటైటిస్ బి ఇన్ఫెక్షన్ నుండి మీరు కోలుకున్నారు.<br>• మీ ద్వారా ఇతరులకు ఇన్ఫెక్షన్ సోకదు. | **మీకు వ్యాక్సిన్ అవసరం లేదు**<br>• మీ హెపటైటిస్ బి పరీక్షా ఫలితాల గురించి మీ వైద్యులందరికీ చెప్పండి.<br>• రోగనిరోధకతను అణచిపెట్టే ఔషధాలు తీసుకునే ముందు, మీ వైద్యుడితో మాట్లాడండి. ఎందుకంటే, ఆ ఔషధాలు హెపటైటిస్ బి మళ్లీ ఉత్తేజిమయ్యే ప్రమాదాన్ని పెంచగలవు. |
| + | − | + | **మీకు ఇన్ఫెక్షన్ సోకింది**<br>• మీ రక్తంలో హెపటైటిస్ బి వైరస్ ఉంది.<br>• మీరు హెపటైటిస్ బి వైరస్‌ను ఇతరులకు వ్యాపింపజేయగలరు. | **మీకు మరిన్ని పరీక్షలు అవసరం**<br>• మరింత మూల్యాంకనం మరియు పరీక్షల కోసం వైద్యుడిని ఎంచుకోండి.<br>• మీ హెపటైటిస్ బి పరీక్షా ఫలితాల గురించి మీ వైద్యులందరికీ చెప్పండి.<br>• మీ భాగస్వామి మరియు మీతో కలసి నివసించే వారికి కూడా తప్పక పరీక్షలు చేయించి వ్యాక్సిన్ వేయించండి. |
| − | − | + | **మీకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది**<br>• ఫలితం అస్పష్టంగా ఉంది–గతంలో లేదా ఇప్పుడు మీకు హెపటైటిస్ బి ఇన్ఫెక్షన్ సోకి ఉండవచ్చు. | **మీకు మరిన్ని పరీక్షలు అవసరం**<br>• మరింత మూల్యాంకనం మరియు పరీక్షల కోసం వైద్యుడిని ఎంచుకోండి.<br>• మీ హెపటైటిస్ బి పరీక్షా ఫలితాల గురించి మీ వైద్యులందరికీ చెప్పండి.<br>• రోగనిరోధకతను అణచిపెట్టే ఔషధాలు తీసుకునే ముందు, మీ వైద్యుడితో మాట్లాడండి. ఎందుకంటే, ఆ ఔషధాలు హెపటైటిస్ బి మళ్లీ ఉత్తేజిమయ్యే ప్రమాదాన్ని పెంచగలవు.<br>• మీ భాగస్వామి మరియు మీతో కలసి నివసించే వారికి కూడా పరీక్షలు చేయించి, వ్యాక్సిన్ వేయించండి. |

HepBHub
doh.wa.gov/hepbhub

Washington State Department of Health

*ఈ పట్టికలోని సమాచారం తీవ్రమైన హెపటైటిస్ బి ఉండే అవకాశం ఉన్న (లేదా కొత్తగా ఇన్ఫెక్షన్‌కు గురైన) వారికి వర్తించదు.

DOH 420-434 October 2022 Telugu

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-841-1410 కు కాల్ చేయండి. చెవిటి లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా WIC@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.

https://www.hepb.org